ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

2. జనన, మరణాల నమోదు సవరణ బిల్లు 2026ను రాజ్యసభ ఈరోజు ఆమోదించింది.

3. రెండు రోజుల పాటు జరిగే రెండవ బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశం ఈరోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది.

4. అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

---------------------------

**RS - SITHARAMAN**

రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. రాజ్యసభలో ఈరోజు అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ మంత్రి... కనిష్ట మద్దతు ధర విధానం కింద చెరకు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర వైవిధ్యభరితమైన వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రైతులు వైవిధ్యమైన పంటల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తూ, పప్పుధాన్యాలు, నూనెగింజలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని చెప్పారు.

సాంప్రదాయ వ్యవసాయంతో పాటు పాడి, చెరకు, మొక్కజొన్న ఉత్పత్తి వంటి రంగాలకు కూడా ఆదాయ వనరులు విస్తరించాయని, తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడిందని మంత్రి తెలిపారు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకం ద్వారా రైతుల అవసరాలను తీర్చడానికి ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ఆమె వెల్లడించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని పశుసంవర్ధక, మత్స్య రంగాలకు కూడా విస్తరించినట్లు సీతారామన్ తెలిపారు. దీనివల్ల చేపల పెంపకం, పశువుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి కార్యకలాపాలలో నిమగ్నమైన రైతులు రాయితీ రుణాలు, ఆర్థిక సహాయం పొందేందుకు వీలు కల్గిందని చెప్పారు.

**NSD**

------------------------------------

**LS - DRUGS**

మాదక ద్రవ్యాల నిరోధక బ్యూరో - 27 దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలు, 19 దేశాలతో అవగాహన ఒప్పందాల ద్వారా మాదకద్రవ్యాల నియంత్రణలో అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసింది. లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ లిఖితపూర్వకంగా ఈ విషయం తెలిపారు. అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం, మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతున్న సవాళ్ల దృష్ట్యా, యువతను మాదకద్రవ్యాల ముప్పు నుండి రక్షించడానికి NCB, సంబంధిత రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల పోలీసుల సమన్వయంతో నిఘా ఆధారిత ఆపరేషన్‌లు, ముందస్తు చర్యలు చేపడుతూనే ఉందని ఆయన చెప్పారు. దేశంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగాన్ని అణచివేయడానికి కేంద్ర, రాష్ట్ర మాదకద్రవ్యాల చట్ట అమలు సంస్థలు, ఇతర భాగస్వాముల మధ్య మెరుగైన సమన్వయాన్ని సమకూర్చేందుకు 4 అంచెల నార్కో-కోఆర్డినేషన్ సెంటర్ యంత్రాంగం ఏర్పాటు చేసినట్లు రాయ్ తెలిపారు.

**NSD**

-----------------------------------

**EVE RS-BIRTH AND DEATH BILL**

జనన, మరణాల నమోదు సవరణ బిల్లు 2026ను రాజ్యసభ ఈరోజు ఆమోదించింది. లోక్‌సభ ఇప్పటికే ఈ బిల్లును ఆమోదించింది. 1969 నాటి జనన, మరణాల నమోదు చట్టాన్ని సవరించడం లక్ష్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఆలస్యంగా జరిగే నమోదు నిబంధనలను మరింత కఠినతరం చేయడానికి, జనన, మరణాలను సకాలంలో నివేదించడాన్ని ప్రోత్సహించడానికి ఈ కొత్త బిల్లును తీసుకువచ్చారు. ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ నిత్యానంద రాయ్.. జనన, మరణాలు ఆలస్యంగా నమోదు చేసుకోవడం వల్ల దుర్వినియోగం జరిగే అవకాశం ఉన్నందున ఈ బిల్లును తెచ్చినట్లు తెలిపారు.

**NSD**

-----------------------------------

**JOSHI - PM SURYA GHAR**

పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా 19 లక్షలకు పైగా గృహాలు ఉచిత విద్యుత్ పొందుతున్నాయని కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ పథకం దేశాన్ని స్వచ్ఛమైన, ఇంధన-సురక్షిత భవిష్యత్తు వైపు సాగుతున్న ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సోలార్ ద్వారా 25 వేలకు పైగా కేంద్ర ప్రభుత్వ భవనాలు, 81 వేలకు పైగా రాష్ట్ర ప్రభుత్వ భవనాలు విద్యుత్‌ను పొందుతున్నాయని మంత్రి చెప్పారు.

**NSD**

-----------------------------------

**HYD-BRICKS ACWG MEETING**

రెండు రోజుల పాటు జరిగే రెండవ బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశం ఈరోజు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రారంభ సదస్సులో ప్రసంగిస్తూ సిబ్బంది, శిక్షణ శాఖ కార్యదర్శి రచన షా... పరారీలో ఉన్న నేరస్థుల ఆచూకీ కనుగొనడానికి, అప్పగింతకు మద్దతు ఇవ్వడానికి, దొంగిలించబడిన ఆస్తులను తిరిగి పొందడానికి, నేరస్థులు, అక్రమ నిధులు సరిహద్దులు దాటడానికి వీలు కల్పించే లోపాలను అరికట్టడానికి మరింత బలమైన సహకారం అందించాలని పిలుపునిచ్చారు. స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధికి - అవినీతి ప్రధాన అడ్డంకిగా మారిందని అన్నారు. ఇది పరిమితంగా ఉన్న ప్రభుత్వ వనరులను ఆసుపత్రులు, పాఠశాలలు, అత్యవసర మౌలిక సదుపాయాల నుండి మళ్లించి, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ఆమె పేర్కొన్నారు. అవినీతి సవాళ్లకు ఏ దేశమూ అతీతం కాదని, ఏ దేశమూ ఒంటరిగా దీనిని అధిగమించలేదని ఆమె పునరుద్ఘాటించారు. అక్రమ ఆర్థిక ప్రవాహాలను నిరోధించడానికి, ప్రజా వనరులను పరిరక్షించడానికి, అంతర్జాతీయ అవినీతి నిరోధక చర్యలను బలోపేతం చేయడానికి సమిష్టిసమన్వయంతో కూడిన అంతర్జాతీయ సహకారం అవసరమని ఆమె కోరారు.

**NSD**

-----------------------------------

**కిషన్ రెడ్డి**

సింగరేణి సంస్థకు కేంద్ర ప్రభుత్వం పూర్తి తోడ్పాటు అందిస్తోందని బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఇందులో భాగంగానే తాడిపల్లి -2 ఓపెన్ కాస్ట్ ను వేలం లేకుండానే కేంద్రం సింగరేణికి కేటాయించినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి దక్కడం పట్ల కేంద్ర మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

**DESK**

----------------------------

**JAISWAL- POJK**

పాకిస్థాన్ ఆక్రమిత జమ్ము కశ్మీర్ లో జరుగుతున్న స్థానిక ఎన్నికలను భారత్ పూర్తిగా ఒక ప్రహసనంగా అభివర్ణించింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, పాకిస్థాన్ బలగాలు జరుపుతున్న ప్రజా నిరసనలు, విచక్షణా రహిత హత్యల నుంచి ఈ డొల్ల ప్రకటనలు వాస్తవాలను దాచలేవని అన్నారు. ఈ ఏడాది జూన్ నుంచి కొనసాగుతున్న అణచివేతలో కనీసం 90 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని జైస్వాల్ తెలిపారు. ప్రజా అసంతృప్తికి పాకిస్థాన్ యంత్రాంగం - తూటాలు, బ్లాక్అవుట్‌లు, భయబ్రాంతులకు గురిచేయడం, అణచివేతతోనే సమాధానం ఇచ్చిందని పేర్కొన్నారు. దీనికి అంతటికి పాకిస్థాన్‌ను బాధ్యులను చేయాలని, మానవ హక్కులపై ఆ దేశం చేస్తున్న కపట ఉపన్యాసాలను ప్రపంచం గుర్తించాలని అన్నారు.

**NSD**

-----------------------------------

**REV. IMD-WEATHER**

అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న రెండు మూడు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, జార్ఖండ్, కేరళ, మాహే, కర్ణాటకలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. రేపటి వరకు హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, మధ్య మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో కూడా ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని పేర్కొంది. రేపు కర్ణాటక, రాయలసీమ, బీహార్, లక్షద్వీప్, జార్ఖండ్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------------------

**REV. HOME MINISTRY-FUGITIVE CRIMINALS**

2019 నుంచి 2026 మధ్య 36 దేశాల నుంచి 274 మంది పరారీలో ఉన్న నేరస్థులను భారత్‌కు తీసుకొచ్చినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది. గత మూడేళ్లలో 401 మంది నేరస్థులపై ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయ్యాయని తెలిపింది. 2025లో ప్రారంభించిన భారత్‌పోల్ ద్వారా 1,400కు పైగా కేంద్ర, రాష్ట్ర దర్యాప్తు సంస్థలను అనుసంధానించినట్లు వెల్లడించింది. 2019 నుంచి 2026 మధ్య పరారీలో ఉన్న నేరస్థులకు చెందిన 17 వేల 874 కోట్ల రూపాయల ఆస్తులను పీఎంఎల్ఏ కింద జప్తు చేసినట్లు తెలిపింది.

**NSD**

------------------------------------

**LAXMAN**

ప్రజారోగ్య మౌలిక వసతులను బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ – PM-ABHIM కింద దేశవ్యాప్తంగా 32 వేల 961 కోట్ల 10 లక్షల రూపాయల పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ తెలిపారు. రాజ్యసభలో డాక్టర్ కె. లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, 11 వేల సబ్ హెల్త్ సెంటర్లు, 5 వేల 456 పట్టణ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, 2 వేల 151 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు, 744 ప్రజారోగ్య ప్రయోగశాలలు, 631 క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణానికి ఆమోదాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎయిమ్స్ బీబీనగర్ తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలకు తృతీయ స్థాయి వైద్యం, వైద్య విద్య, పరిశోధనలో కీలకంగా పని చేస్తోందన్నారు.

**DESK**

------------------------------

**GAURAV : PAWAN DPP 04-08-2026**

**LS - DRUGS**

The Narcotics Control Bureau (NCB) has strengthened international cooperation in drug control through bilateral agreements with 27 countries and MoUs with 19 countries. Minister of State for Home, Nityanand Rai said this in a written reply to a Question in Lok Sabha today. He said that in view of the increasing challenges of illegal narcotics trade and drug abuse, NCB, in coordination with concerned State and Union Territory Police, continues to undertake intelligence-led operations and preventive measures to protect youth from the menace of drugs. Mr Rai said, a 4-tier Narco-Coordination Centre mechanism has been established for ensuring better coordination between Central and State Drug Law Enforcement Agencies and other stakeholders in the field of controlling drug trafficking and drug abuse in India. The Minister said, NCB has been regularly coordinating with other agencies like Excise, Border Security Force, State Anti-Narcotics Task Force to conduct joint operations to control drug trafficking.

**<><>><>DIPENDRA/1400**.

**SANJIO EP-I 04-08-2026**

**JAISWAL- POJK**

India has termed the so called local elections in Pakistan occupied Jammu and Kashmir as complete Farce. Briefing media in New Delhi, MEA Spokesperson Randhir Jaiswal said that these hollow exercises cannot hide the reality as the real thing which is happening in PoJK is public protest and wanton killings by Pakistani Forces. He said that since June this year, at least 90 civilians have lost their lives in the continuing crackdown. He said that the Pakistani establishment has answered public discontent with bullets,black outs, intimidation and repression. He added that Pakistan must be held accountable and the world should see Pakistan's hypocritical lecturing on human rights.

**BYTE- RANDHIR JAISWAL**

**<><> AMAN/SUPARNA/1652**

**SANJIO: MEENU EP-1 04.08.2026**

**HYD-BRICKS ACWG MEETING**

The two-day 2nd BRICS Anti-Corruption Working Group (ACWG) Meeting commenced in Hyderabad today. The two-day meeting, includes the 2nd Meeting of the BRICS Expert Network on Asset Recovery. Addressing the delegates, Ms. Rachna Shah, Secretary, Department of Personnel & Training, Government of India, who was the Chief Guest at the inaugural session, called for stronger cooperation to trace fugitive offenders, support extradition, recover stolen assets and close loopholes enabling the cross-border movement of offenders and illicit funds.

She said that corruption remains a major obstacle to sustainable and inclusive development. She noted that it diverts scarce public resources away from hospitals, schools and critical infrastructure, and undermines public trust. She underlined that no country is immune to the challenge of corruption and that no country can overcome it alone. She called for collective, coordinated and sustained international cooperation to prevent illicit financial flows, safeguard public resources and strengthen the international anti-corruption architecture.

The two-day programme includes deliberations on the BRICS Repository on Informal Cooperation for Tracing Fugitive Offenders Sought for Corruption and Supporting Extradition, the BRICS Network of Law Enforcement Practitioners, and the 2nd Meeting of the BRICS Expert Network on Asset Recovery. The programme also includes a side event on Ethical Governance

<>**<>Mahesh Srinivasa/HYD/MAIL/1613**

**GAURAV EP-I 04-08-2026**
**JOSHI - PM SURYA GHAR**

Union Minister of New and Renewable Energy Pralhad Joshi today said that with the PM Surya Ghar: Muft Bijli Yojana, over 19 lakh households are reporting zero electricity bills. In a social media post, he said that the scheme is empowering citizens while accelerating India's transition towards a clean and energy-secure future. The Minister highlighted that over 25 thousand Central Government buildings and more than 81 thousand State Government buildings are now powered by rooftop

solar.

**<><>SAMARTH/AMAN/1430 HRS**

**SANJIO::CR EPP 04-08-2026**

**EVE RS-BIRTH AND DEATH BILL**

The Parliament has passed the Registration of Births and Deaths (Amendment) Bill, 2026, with Rajya Sabha approving it today. Lok Sabha has already passed the Bill. Minister of State for Home Nityanand Rai moved the bill, which aims to amend the Registration of Births and Deaths Act, 1969.

The new bill has been brought to make provisions for delayed registration more stringent and to encourage timely reporting of events of birth and death. The Bill provides that if a birth or death is reported to the Registrar more than one year but within two years after its occurrence, it may be registered only with the approval of the District Magistrate, Sub-Divisional Magistrate, or an Executive Magistrate authorised by the District Magistrate, following verification of the authenticity of the birth or death.

Replying to debate over the Bill, Mr Rai said, the bill has been brought in view of the possible misuse of delayed registration. He said, if a birth or death is reported to the Registrar more than two years, it will be registered only on the order of a Judicial Magistrate of the First Class. The Minister said, the system remains largely unchanged, except for the provision of delayed registration beyond two years.

Mr Rai said that the intent behind this amendment is clear as the government wants to ensure that every child born in the country is duly registered. The Minister added that it also aims to prevent discrepancies such as cases where births are registered improperly or manipulated for vested interests. He said, similarly, every death must also be properly recorded in a timely manner, ensuring that there is no scope for misuse or irregularities in records.

**(Byte - Nityanand Rai)**

**DIPENDRA/ANUPAM/1517**

**GAURAV DP-I 04-08-2026**

**REV. HOME MINISTRY-FUGITIVE CRIMINALS**

India has brought back 274 fugitive criminals from 36 countries between 2021 and 2026. The Ministry of Home Affairs said that to strengthen action against fugitives, **the government** enacted the Fugitive Economic Offenders Act in 2018. It added that India has developed an integrated, intelligence-led and technology-driven model to combat fugitive criminals.

The Ministry said that before 2014, India had extradition treaties with only 37 countries and there was also no dedicated law to deal with economic fugitives or to confiscate their assets. It informed that between 2004 and 2013, India secured the extradition of only four fugitives per year on average, while 110 extradition requests remained pending. The Ministry highlighted that previous governments lacked the political will to bring back fugitives but the current government has made the extradition of fugitives a 'national priority'.

**ARZOO/PRIYA/1354 HRS**

**GAURAV : PAWAN DPP 04-08-2026**

**RS - SITHARAMAN**

Finance Minister Nirmala Sitharaman has said that the government has taken several significant steps to enhance farmers' income and ensure agricultural sustainability. Replying to supplementaries in the Rajya Sabha today, Ms Sitharaman said, under the Minimum Support Price MSP framework, emphasis has been laid on promoting crops such as sugarcane, cereals, pulses, oilseeds, and other diversified agricultural produce. She said, special focus has been given to pulses and oilseeds, encouraging farmers to shift towards diversified cropping patterns. The Minister said, income sources have also expanded beyond traditional farming to include dairy, sugarcane, and maize production, thereby strengthening the rural economy. She said, the Direct Benefit Transfer scheme has provided financial assistance of six thousand rupees to farmers, helping them meet their essential needs. Ms Sitharaman said, the Kisan Credit Card facility has been extended to sectors such as animal husbandry and fisheries. She

said, it has enabled farmers engaged in activities like fish farming, cattle rearing, and poultry farming to access concessional loans and financial support. The Minister said, these initiatives have a positive impact in regions like the North-East, where allied agricultural activities are growing rapidly. She said, farmers are now able to secure better value for their produce and diversify their income streams. Ms Sitharaman informed that adoption of solar pumps has reduced farmers’ dependence on conventional electricity, lowering costs significantly.

**<><>ANUPAM, DIPENDRA/1324 HRS**

**GAURAV DP-I 04-08-2026**

**REV. IMD-WEATHER**

India Meteorological Department has issued a red color warning for heavy to very heavy rainfall over Assam, Meghalaya, Sub-Himalayan West Bengal, and Sikkim for today. The Met Department has forecast heavy rainfall over the Andaman and Nicobar Islands, Chhattisgarh, Coastal Karnataka, Jharkhand, Kerala, Mahe, and South Interior Karnataka during the next two to three days. Similar weather conditions are expected to prevail over Haryana, Chandigarh, Delhi, Punjab, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Madhya Maharashtra, Odisha, Uttar Pradesh, and Uttarakhand till tomorrow.

The weather agency has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over Coastal Karnataka, Rayalaseema, Bihar, Interior Karnataka, Lakshadweep, and Jharkhand for tomorrow. Similar conditions are expected to prevail over Madhya Pradesh, Odisha, Telangana, West Bengal, Sikkim, Chhattisgarh, Coastal Andhra Pradesh, and Vidarbha till tomorrow. **Meanwhile, many parts of National Capital Region today experienced light rainfall today.**

**ISHANI/PRIYA/1401 HRS**